## కాంగ్రెస్‌తో కరెంటు కష్టాలు తప్పవు



కాశీబుగ్గ: కాంగ్రెస్ పాలనలో ఎప్పటికీ కరెంటు కష్టాలే. పంటలు పండక, అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డరు. చాలామంది అప్పులకు వడ్డీలు కట్టలేక వ్యవసాయ భూములను అమ్ముకున్నరు. బీఆర్ఎస్ సర్కారు వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తోంది. పంట దిగుబడి మంచిగ వస్తున్నది. రైతులకు ఎలాంటి కష్టాలు లేవు. కాంగ్రెస్ పాలన గుర్తుచేసుకుంటేనే భయం వేస్తోంది. వాళ్లు గెలిస్తే 3గంటల కరెంటు ఇస్తామం టున్నరు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కరెంటు కష్టాలు మొదలవుతాయి. రైతుల బతు కులు ఆగమమవుతాయి. వ్యవసాయ రంగాన్ని మరిచిపోవాల్సి వస్తుంది. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతాయి. సామాన్యులు బతకడం చాలా కష్టమైతది.

*- దయ్యాల వేణు, రైతు, ఆరెపల్లి, హసన్‌పర్తి*

## కాంగ్రెస్ వస్తే.. ధరణి తీసేస్తే కష్టమే..



పర్వతగిరి: రైతులకు ఇబ్బందులు ఉండొద్దనే ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణిని తీసుకు వచ్చారు. కాంగ్రెస్ వాళ్లు వస్తే ధరణి తీసేస్తే రైతులకు కష్టమే. రైతుల హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంటది. ఎంతో మేలు కలిగేలా ప్రతి రైతుకు తన భూమిపై సర్వ హక్కులు కల్పించేదిగా ధరణిని రూపొందించారు. రైతులకు రైతుబంధు కింద పెట్టు బడి ఇస్తున్నారు. అప్పుల పాలు కాకుండా సీఎం కేసీఆర్ సాయం అందిస్తున్నారు. కరెంటు మూడు గంటలే ఇస్తామని కాంగ్రెస్ వాళ్లు చెబుతున్నారు. రైతు బతుకు ఆగ మయ్యే స్థితి వచ్చింది. గతంలో రాత్రిపూట కరెంటు సరఫరాతో అనేక ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు 24 గంటల కరెంటుతో రైతుల అవస్థలు తప్పాయి.

*- సముద్రాల సారమ్మ, మహిళా రైతు, పర్వతగిరి*



# మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

- ప్రజల రుణం తీర్చుకుంటా
- అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం
- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు
- వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్
- పర్వతగిరి మండలంలో విస్తృత ప్రచారం

పర్వతగిరి, నవంబర్ 23: మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. గురువారం మండలం లోని ముంజాలకుంట తండా, పెద్ద తండా, బూరుగు మళ్ల, మోత్యా తండా, మంగ్యాత్మతండా, రావూర్, అన్నారం, కల్లెడ, దూపతండా, పర్వతగిరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి తనను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట ర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. 24గంటల కరెంట్, రైతుబంధుతో రైతులను, కల్యాణ లక్ష్మీతో ఆడబిడ్డల తల్లిదండ్రులను, పెన్షన్లతో వృద్ధులు, దివ్యాంగులను ఆదుకుంటున్నారని వివరించారు. ఇంకా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను అమలు చేశారని చెప్పారు. 50ఏళ్ల పాటు పరిపాలిం చిన పార్టీలు ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోక, కమీషన్లకే పరిమితమయ్యారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. కొత్త బిచ్చగాడిలా ప్రతిపక్ష నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునే యత్నం చేస్తున్నారని చెప్పారు. వారిని తరిమికొట్టి, నిత్యం అందు బాటులో ఉంటున్న తనను ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ కమల పంతులు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వ ర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్‌లు పట్టాపురం ఏకాంతంగౌడ్, ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, బోయినపెల్లి యుగేందర్‌రావు, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ రంగు రజిత, చిన్నపాక శ్రీనివాస్, చీమల భిక్షపతి, ఏర్పుల శ్రీని వాస్, సర్పంచులు ఇందిరా జీతేం దర్‌రెడ్డి, శోభా పరమే శ్వర్‌రావు, మాలతీ సోమేశ్వర్‌రావు, యశోద బాబు, లునా వత్ గణేశ్, ఈర్యానా యక్, బండి సంతోష్ గౌడ్, జ్యోతి రవి, పంజా మహేశ్, పర్వతగిరి ఎంపీ టీసీ మాడుగుల రాజు పాల్గొ న్నారు.





అన్నారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్, హాజరైన ప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్

## ‘అరూరి’కి మున్నూరు కాపు సంఘం మద్దతు

హసన్‌పర్తి, నవంబర్ 23: హసన్‌పర్తికి చెందిన మున్నూరుకాపు సంఘం గురు వారం ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్‌కు మద్దతు తెలిపింది. డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హసన్‌పర్తికి చెందిన మున్నూరుకాపు సంఘం అధ్య క్షుడు ఎడ్ల సుధాకర్, మరికొందరు డాక్టర్లు మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా అరూరి మాట్లాడుతూ మున్నూరుకాపులకు ఆత్మగౌరవ భవనాలు, వారి సంక్షే మానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. మున్నూరుకాపులు తనను మూడోసారి ఆశీర్వదించాలని కోరారు. ఆత్మ చైర్మన్ కుందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, సందీప్ పాల్గొన్నారు.



వర్ధన్నపేట: వర్ధన్నపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



మడికొండ చౌరస్తాలో ప్రచారం

వర్ధన్నపేట/హ సన్‌పర్తి/మడి కొండ, నవంబర్ 23: బీఆర్ఎస్ అ భ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోరుతూ పార్టీ శ్రేణులు గురు వారం విస్తృతంగా ప్రచారం నిర్వహిం చారు. వర్ధన్నపేట పట్టణంలోని 8వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిం చారు. అరూరి రూ.160కోట్ల నిధులతో అభివృద్ధి చేశారని వివరించారు. మరింత అభివృద్ధి సాధించాలంటే మరోసారి గెలిపించాలని కోరారు. మండలంలోని దమ్మ న్నపేట, ఇల్లంద, ల్యాబర్తి, కట్ర్యాల, ఉప్పరపల్లి, నల్లబెల్లి పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించి అరూరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వర్ధన్న పేట మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, రైతు సమితి కన్వీనర్ మోహన్‌రావు, పట్టణ ముఖ్యనాయకులు ఎండీ.అన్వర్, వీరస్వామి, సురేశ్ పాల్గొన్నారు. నగరం లోని గ్రేటర్ 65వ డివిజన్ పరిధి హసన్‌పర్తి మండలం మునిపల్లిలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నద్దునూరి కరుణాకర్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి అరూ రిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆత్మ డైరెక్టర్ మ్యాదెర దేవేంద్ర, రవి, సుమన్, సాగర్, రాజేశ్, విక్రమ్, సాములు, సాంబయ్య, చంద్రశేఖర్, కుమార్, మల్లయ్య, ఎల్లమ్మ, రమ, శోభ, సునీత, ఎల్లమ్మ, వసంత పాల్గొన్నారు. మడికొం డలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పల్లపు రాజేం దర్, మూల నాగరాజువర్మ, కిషన్, శరత్, ఒర్సు రాజు, పుష్ప, సాగర్, పూర్ణచం దర్, రాజుకుమార్, రవీందర్ పాల్గొన్నారు.



మునిపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# దివ్యాంగుల సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కే

- అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం
- దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్
- పింఛన్ లబ్ధిదారుల ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి



దివ్యాంగులతో సెల్ఫీ దిగుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్, వాసుదేవరెడ్డి

ఐనవోలు: దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపిన బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రమేశ్ కోరారు. గురువారం మండలంలోని పున్నేల్ క్రాస్ సమీపంలోని సత్యం గార్డెన్‌లో రాష్ట్ర దివ్యాంగుల కార్పొ రేషన్ చైర్మన్ కే వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల పింఛన్ లబ్ధిదారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అరూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉంటుంద న్నారు. ఎమ్మెల్యే అరూరి మాట్లాడుతూ సమైక్య పాల నలో దివ్యాంగులు అనేక కష్టాలు పడ్డారని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దివ్యాంగులకు అండగా నిలిచారన్నారు. కేసీఆర్ ముందుగా పింఛన్‌ను ఒకేసారి రూ.200 నుంచి రూ.2వేలకు పెంచారని తెలిపారు. ఆ తర్వాత మళ్లీ రూ.3వేలకు పెంచి, ఇటీవల రూ.4,016 చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మళ్లీ అధి కారంలోకి వస్తే పింఛన్ ను రూ.6వేలకు పెంచుతామని తెలిపారు. దివ్యాంగులకు గృహలక్ష్మి, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తున్నట్లుగా చెప్పారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేక కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాలు చేతులెత్తేశాయనే విషయాన్ని ఇక్కడి ప్రజలు గమనిస్తు న్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు బంధు, పింఛన్‌తో సహా అనేక సంక్షేమ కార్యక్రమాలను నిలిపివేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఎలక్షన్ కమిషన్‌కు వినతి పత్రం అందజేయడం సిగ్గుచేటని విమర్శించారు. రైతు రుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకన్న, జన్ను రాజు, ఎండీ మున్నా, పిన్నింటి రవీందర్‌రావు, అరూరి రంజిత్, మంతుర్తి రమేశ్, మహ్మద్ మున్నా, కిషన్‌రావు పాల్గొన్నారు.